రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నిజాంపేట(మెదక్): చల్మెడలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

కొల్చారం(నర్సాపూర్): కష్టకాలంలో రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంగోడ్, అంసాన్ పల్లి, కొల్చారం, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, చిన్నఘనాపూర్, వరిగుంతం, సంగాయిపేట, రంగంపేట, ఎనగండ్ల గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐకేపీ, రైతు సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ సునీతారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల, ఎంపీపీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్ కుమార్, మెదక్ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ భూపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు శేఖర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పీఏసీఎస్‌ల పాలక మండలి డైరెక్టర్లు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): రైతులు దళారులను ఆశ్రయించకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎంపీపీ చందన అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని ఆరెపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనాథ్, ఎఫ్ఎసీఎస్ చైర్మన్ రమేశ్, ఏడుపాయల డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే.. మండల కేంద్రం పాపన్నపేటలో జెడ్పీటీసీ షర్మిల, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లేశం, కో ఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ గురుమూర్తి, గజవాడ రాజేశ్వర్, పోతేదార్ మల్లన్న, రంగంపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో రామయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచించారు. రామాయంపేటలో శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చంద్రం, సీఈఓ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాట్రియాల గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్యాం, ఉప సర్పంచ్ స్రవంతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మెదక్ రూరల్: మెదక్, హవేళిఘనాపూర్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఏఈఓలు, సిబ్బంది ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి, చందాపూర్, కోర్విపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వారిలో జంగరాయి రైతు సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, సర్పంచ్‌లు, డైరెక్టర్‌లు, నాయకులు తదితరులున్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వారిలో మండల ప్రత్యేక అధికారి జయరాజ్, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, దుర్గారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు



అల్లాదుర్గంలో వర్షానికి నేలవాలిన జొన్న పంట

అల్లాదుర్గం(మెదక్): అకాల వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు అల్లాదుర్గం మండలంలో పంటలు దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన జొన్న, వరి పంటలు అకాల వర్షంతో నేలపాలయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గడిపెద్దాపూర్, బహిరన్‌దిబ్బ, వెంకట్‌రావ్‌పేట, రెడ్డిపల్లి, అల్లాదుర్గం గ్రామాల్లో జొన్న, వరి పంటలు వర్షానికి నాశనమైనట్లు రైతులు చెప్పారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను శుక్రవారం అల్లాదుర్గం వ్యవసాయాధికారి రాజేశ్, సిబ్బందితో కలిసి పరిశీలించారు.

రేగోడ్(మెదక్): మండలంలో జొన్న పంట నేల కొరిగి నష్టం వాటిల్లింది. వర్షానికి జొన్న నల్లగా మారుతుందని రైతులు తెలిపారు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్, వెంకటాపూర్(ఆర్), బూరుగడ్డ తదితర గ్రామాల్లో వరి పంటను ఏఓ స్వప్న పరిశీలించారు. ఏఈఓలు రాజశేఖర్‌గౌడ్, దివ్య, సృజన రైతులు పాల్గొన్నారు.

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో పంట నష్టం వివరాలను మండల వ్యవసాయ అధికారి నాగమాధురి సేకరించారు. ఏఈఓలు, సర్పంచ్‌లు, రైతులు ఉన్నారు.

క్లుప్తంగా

అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



డ్రెస్స్ మెటీరియల్ అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. జెండర్ డిస్క్రిమినేషన్ ఫ్రీ సొసైటీ పైలట్ ప్రాజెక్ట్ కింద కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వ పాఠశాలల డ్రెస్సులు కుట్టే పనులు సునీతారెడ్డి శుక్రవారం అప్పగించారు. డ్రెస్సుల మెటీరియల్‌ను ఆమె పలువురు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారి బ్రహ్మాజీ, సీడీపీఓ హేమభార్గవి, ఏఆర్ఈఎస్ డైరెక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపు ప్రారంభం



క్యాంపును ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

మనోహరబాద్(తూప్రాన్): మండలంలోని గౌతోజీగుడ గ్రామంలో ఏఐజీ ఆస్పత్రి వారు నిర్వహించిన హెల్త్ క్యాంపును జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత ప్రారంభించారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

పెద్దశంకరంపేట(మెదక్): అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారాన్ని చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అని చెపుతున్నా.. ఇప్పటి వరకు పంట నష్టపరిహారాన్ని చెల్లించలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రావణ్‌కుమార్, కృష్ణ, సాయిలు, ఆర్.సాయిలు, కిషన్, సుధాకర్,విశ్వనాథం తదితరులున్నారు.

మే1 నుంచి రగ్బీ కోచింగ్ క్యాంపు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట మోడల్ పాఠశాల ఆవరణలో రగ్బీ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కరణం గణేశ్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు ఆదేశాల మేరకు క్యాంపు నిర్వహిస్తున్నట్లుతెలిపారు. 8 నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న బాలబాలికలకు రగ్బీ క్రీడలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు సాయంత్రం 4 నుంచి 6 వరకు నిర్వహించే క్యాంపును క్రీడాకారులు వినియోగించుకోవాలన్నారు.

పనుల్లో వేగం పెంచాలి



మాట్లాడుతున్న ముత్యంరెడ్డి

తూప్రాన్: మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని గడా ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంరెడ్డి మాట్లాడారు. పలు అంశాలపై తీర్మానాలు చేశారు. అనంతరం గడా ప్రత్యేక అధికారి పట్టణంలోని వినాయక్ నగర్‌లో పెండింగ్ పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, వైస్‌చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు ఉన్నారు.

పరిశోధన, అభివృద్ధి ఎంతో ముఖ్యం

నర్సాపూర్: ఆవిష్కరణలు, వృద్ధిని నడిపించడంలో పరిశోధన, అభివృద్ధి ఎంతో ప్రాముఖ్యత కల్గి ఉంటాయని వేదిక్ డైరెక్టర్ డాక్టర్ శివకుమార్ కృష్ణన్ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఆర్ అండ్‌డీ షోకేస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వేదిక్ ఆర్‌అండ్‌డీ డీన్ డాక్టర్ రాజు, అసోక్ డీన్ డాక్టర్ రామస్వామి, బీవీరాజు కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే మెరుగైన విద్య

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన విద్య వైద్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. మండలంలోని చెట్ల తిమ్మాయిపల్లి ఆత్మగౌరవ యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దయాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మ ఆలయ ఉత్సవాలు



ఆలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో పెద్దమ్మ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నరేందర్, రంగారావు, యాదవరావు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే.. ఈ ఉత్సవాల్లో ఎంఎస్ఎస్ఓ మైనంపల్లి రోహిత్ కూడా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోనం ఎత్తిన ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మిర్జాపల్లిలో పెద్దమ్మ ఉత్సవాల్లో భాగంగా మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి అమ్మవారికి బోనం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదవరావు,మనోజ్, కృష్ణాగౌడ్ తదితరులున్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

కౌడిపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రాజునాయక్



మాట్లాడుతున్న ఎంపీపీ రాజునాయక్

కౌడిపల్లి(నర్సాపూర్): వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని ఎంపీపీ రాజునాయక్ అన్నారు. శుక్రవారం ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో ధాన్యం తడుస్తున్నాయని అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జెడ్పీటీసీ కవిత మాట్లాడుతూ.. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు రాకపోవడం సరికాదన్నారు. సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని చెప్పారు. ఆసరా పింఛన్ లబ్ధిదారుల కుటుంబాలకు మిషన్ వాత్సల్య పథకం వర్తించదని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం 1 నుంచి 18 ఏళ్ల లోపు పిల్లలకు విద్య, వైద్యానికి ప్రభుత్వం నెలకు రూ. 4వేలు ఇవ్వనుందని చెప్పారు. ప్రస్తుతం దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. జాజితండా సర్పంచ్ రమేశ్ మాట్లాడుతూ.. తండాలో ఉపాధి హామీ పనులు జరగడంలేదన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ కిషన్, డాక్టర్ శ్రీకాంత్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు రామాగౌడ్ వివిధ శాఖల పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆలయ భూమి సర్వే

నర్సాపూర్ రూరల్: మండలంలోని మహ్మదాబాద్‌లో ఆంజనేయస్వామి భూమిని శుక్రవారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి, హద్దులు ఏర్పాటు చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నర్సాపూర్: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టీపీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. అకాల వర్షాలతో రైతులు పంటలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.


కొనసాగుతున్న దీక్షలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షలు శుక్రవారం నాటికి 33వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వంజరి సంఘం సభ్యులు పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు హరికిషన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేంద్రప్రసాద్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు వెంకటేశం, సభ్యులు ప్రసాద్, నాగేశ్వర్, రవీందర్, బస్వరాజ్, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీశైలం, సతీశ్, రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన నాయకులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేటకు చెందిన నాయకులు ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసినట్లు బీఆర్ఎస్ నాయకులు భాగ్యరాజ్ తెలిపారు. చందాయిపేటలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశామన్నారు. ఉపసర్పంచ్ సంతోష్, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులున్నారు.

చెట్లను నరకడం సరికాదు



టేక్మాల్(మెదక్): హరితహారం మొక్కలను విద్యుత్ అధికారులు నరికి వేయడంపై సర్పంచ్ సుప్రజా మండిపడ్డారు. గ్రామ పంచాయతీకి ఎలాంటి సమాచారం లేకుండానే చెట్లను నరకడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శి కమలబాయి, రాములు ఉన్నారు.

ఘనంగా పెద్దమ్మ కల్యాణం

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నాల్గవ వార్షికోత్సవంలో భాగంగా పెద్దమ్మ కల్యాణం నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రాజయ్య, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

సన్మానం

రామాయంపేట(మెదక్): మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ మైనంపల్లి రోహిత్‌ను నార్సింగి వద్ద బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్, నాయకులు ఉన్నారు.

రైతు పరామర్శ బృంద సభ్యులుగా ప్రభాకర్ రెడ్డి

పాపన్నపేట(మెదక్): రైతు పరామర్శ కాంగ్రెస్ పార్టీ బృంద సభ్యులుగా మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

12 ద్విచక్రవాహనాలు సీజ్

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ మండలంలోని మదుల్వాయి గ్రామంలో మెదక్ రూరల్, కొల్చారం ఎస్ఐలు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కలిసి కట్టడి ముట్టడిలో భాగంగా ధ్రువపత్రాలు సరిగ్గా లేని 12 బైక్‌లు సీజ్ చేశారు. నాలుగు పోలీస్ స్టేషన్ల సిబ్బంది హాజరయ్యారు.

నర్సాపూర్‌లో రెండు నవోదయ సెంటర్లు

నర్సాపూర్: పట్టణంలో నవోదయ పరీక్ష రాసేందుకు రెండు సెంటర్లు ఏర్పాటు చేశారని సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ సామ్యానాయక్ చెప్పారు. పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, విష్ణు ఉన్నత పాఠశాల్లో సెంటర్లు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈనెల 29న నవోదయ ప్రవేశ పరీక్ష జరుగనున్నందున పరీక్ష సెంటర్ ఇన్విజిలేటర్లకు ఆయన శుక్రవారం పరీక్ష నిర్వహణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్‌కార్డు లేదా నివాస ధ్రువీకరణ పత్రం వెంట తీసుకొని రావాలని సామ్యానాయక్ సూచించారు.

అంగన్‌వాడీలను వినియోగించుకోవాలి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని జీడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఈసీసీడే నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ రేఖ హాజరై పలు సూచనలు ఇచ్చారు. పిల్లలకు అంగనవాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం అభిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు

వీఓఏల భిక్షాటన

మనోహరాబాద్(తూప్రాన్): వీఓఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో శుక్రవారం మనోహరాబాద్‌లో ఆ సంఘం సభ్యులు సీఐటీయూ ఆధ్వర్యంలో భిక్షాటన చేశారు.